ట్రెయిన్ స్టేషన్లోకి వస్తోంది. వాటర్ కూలర్ ఎక్కడుందో చూసుకుంటే మంచిదనుకుంటూ దుర్గ కిటికీలోంచి తల బయటకు పెట్టి చూస్తోంది. హిగ్గిన్ బాథమ్స్ షాపు, బ్రెడ్, ఆమ్లెట్ వేసే అబ్బాయి, బెదురుగా నిలిచిన కొత్తపెళ్లికూతురు, పరుగులు పెడుతున్న ఎర్రచొక్కాల పోర్టర్లు, కంగారుగా పెట్టెల్లోకి వెతికి చూడబోతున్న యువకుడు, విసుక్కుంటూన్న ముసలాయన, ఆరంజి కలరు చీరలో అందగత్తె..

అందరూ గబగబా కళ్లముందు తిరిగి ట్రెయిన్ ప్లాట్‌ఫారం చివరకొచ్చి ఆగడంతో దుర్గ ఉస్సురంది. వాటర్ కూలర్ కోసం వెతుక్కుంటూ వెళ్లాల్సిందే. తక్కినవన్నీ కనబడ్డాయికానీ అదిమాత్రం కంటబడలేదు.

''అవునూ. ఆ ఆరంజి కలరు చీరలో కనబడ్డది తన కాలేజీమేట్ జానకి కాదూ? పన్నెండేళ్లయింది చూసి. గుర్తుపట్టగలదా? ఈ ఊళ్లోనే ఉందా? ఏమో! అసలు జానకేనా!? అయ్యే ఉంటుంది. అంతటి సౌందర్యం దానిదే. ముట్టుకుంటే మాసిపోతుందేమోనన్నంత తెలుపు. దాని పక్కనుంచుంటే తనలాటివాళ్లని ఎవడూ కన్నెత్తి చూడడు. పన్నెత్తి పలకరించడు. అంతటి అందం దాని సొత్తు. తన పెళ్లికి ఒకలా కారకురాలు కూడా. మంచినీళ్ల జగ్ నింపేమాట మరుపున పడి దుర్గ గతంలోకి జారుకుంది.

తను కాలేజీ రోజుల్లో పరమ రౌడీ. టామ్‌బాయ్ అనేవాడు కెమిస్ట్రీ లెక్చరరు. క్లాసులో దాదాపు అందరూ ఆడపిల్లలే కావడంతో తన అల్లరికి హద్దూ, పద్దూ లేకుండాపోయేది. కెమిస్ట్రీ, బోటనీ, జువాలజి గ్రూపులో మగాళ్లు పెద్దగా ఉండేవారు కారు. తన క్లాసులో శేఖరం ఒక్కడే మగాడు. మహా బిడియస్తుడు. పప్పుసుద్ద అని ఏడిపించేది తను. ఎప్పుడూ తలవంచుకునే ఉండేవాడు. తనను చూస్తేనే హడల్. అది అలుసుగా తీసుకుని తను మరింత ఆట పట్టించేది. క్లాసులో ఉన్న నలభైమందిలో ముప్పైమంది తనకు పత్తాసు పలికేవారే. లెక్చరర్ల మీదే కాదు, మెతకగా కనబడే సాటి క్లాస్‌మేట్స్ మీద కూడా ఎన్నో ప్రాక్టికల్ జోక్స్ వేసేది.

**అడల్ట్స్ ఓన్లీ!**


అలాటి ప్రాక్టికల్ జోకే శేఖరం మీద వేసారు బొటానికల్ టూర్లో. తాము బస చేసిన ట్రావలర్స్ బంగళా ఊరికి చివరగా, భయం గొలిపేట్లు ఒంటరిగా ఉంది. ఆడపిల్లలంతా రూముకి నలుగురైదుగురు సర్దుకున్నారు. కూడా వచ్చిన లెక్చరరు కూడా లేడీయే కావడంతో శేఖరానికి విడిగా రూము ఇచ్చారు. అతను బిక్కమొహం వేసుకుని తన గదికి వెళుతూ ఉంటే తనకు ఓ ఐడియా వచ్చింది. వెంటనే తన ఫ్రెండ్సందరికీ చెప్పింది. అందరూ హుషారుగా సరే, సరేనన్నారు.

అర్ధరాత్రి దాటాక సుభద్ర- పొడుగ్గా, లావుగా ఉండేది- దెయ్యం వేషం కట్టింది. పదిమంది గడుగ్గాయి ఆడపిల్లలు తలచుకుంటే భూతాల ఎఫెక్ట్సు తెప్పించడం ఎంతసేపు? కిటికీ రెక్కలు టపటపా కొట్టుకోవడం, తీగ పెట్టి తలుపు గడియ లేపడం, 'ఊ..' అనే శబ్దాలు నిట్టూర్పులు, ఫాన్ పెట్టి చల్లటిగాలి గదిలోకి పంపడాలు, లైట్లు ఆర్పి వెలిగించడాలు- అన్నీ అద్భుతంగా కుదిరేయి. శేఖరం నిజంగా హడలి చచ్చిపోయినట్లే ఒక్క కేకపెట్టి విరుచుకుపడిపోయేడు.

ఆ కేకతో మేడమ్ పరిగెట్టుకు వస్తుందని భయపడ్డారం

# బిడియం

-శిల్పి



దరూ. అంతలో మెట్లమీద ఆవిడ అడుగుల చప్పుడు వినబడడంతో అందరూ పారిపోయి ఎవళ్ల గదుల్లో వాళ్లు దూరేసారు. తను మాత్రం మిగిలిపోయింది. మేడమ్ వచ్చి శేఖరాన్నిచూసి, లేపి వాకబు చేస్తే తాము చేసిన ఆగడం బయటపడుతుంది. తనే దీనికి నాయకురాలన్న విషయమూ బయపడుతుంది. క్లాసందర్నీ శిక్షించలేదు కాబట్టి వాళ్ళని వదిలేసి తనొక్కదాన్నీ దండించడం ఖాయం. అది తప్పాలంటే శేఖరం ఇలా మేడమ్ కంటబడకుండా ఉండడం అత్యవసరం.

మొట్టమొదట గది తలుపు వేసేసి గడియ పెట్టేసింది తను. బెడ్‌రూమ్ లైట్ మాత్రం వేసింది. నేలమీద కూచుని శేఖరం తలను ఒళ్లో పెట్టుకుని కూచోబోయింది. నైట్‌గౌన్ టైట్‌గా ఉందేమో, సహకరించలేదు. కాస్త పైకి లాగవలసి వచ్చింది. శేఖరం స్పృహలో లేడు కదన్న ధైర్యంతో కాస్త పైకి లాక్కుని అతడి భుజాల క్రిందుగా చేతులు వేసి పైకి లాగబోయింది. మంచి బలంగా ఉన్నాడు. లాగడం కష్టంగానే ఉంది. ఊపిరి బిగపట్టి గట్టిగా ప్రయత్నిస్తే అతని తల వచ్చి తన వక్షానికి కొట్టుకుంది. కాస్త సర్దుకుని దాన్ని తొడమీదకు జార్చి పెట్టుకుంది. అతని నుదుటిమీద చెమట తుడుద్దామని చూస్తే దగ్గర్లో గుడ్డ కనబడలేదు. నైట్‌గౌన్ గుండెలమీద ఫ్రిల్ పెట్టి తుడవబోతే అతని మొహానికి తన రొమ్ముల్ని వేసి రుద్దినట్టయింది. దాంతో మధ్యలో మానేసింది. మనిషిలో చలనం కనబడటం లేదు. అంతలో పాలిపోయిన అతని మొహం మీద చూపు పడగానే అనిపించింది మంచినీళ్ళు పట్టిస్తే మెలకువ వస్తుందేమోనని. నీళ్లకూజా దూరంగా ఉంది. లేచి పట్టిద్దామంటే మళ్లీ తలకాయ ఎక్కడ కొట్టుకుంటుందోనన్న భయం. కాస్సేపు ఆగింది. మేడమ్ అడుగుల చప్పుడు వినబడుతోంది. ఆవిడ ప్రతీ రూముకి వచ్చి తనిఖీ చేస్తోందిలా వుంది. ఇంకా ఇక్కడదాకా రాలేదు. ఆమె వచ్చేలోపులో ఇతనికి స్పృహరాకపోతే ఇంతే సంగతులు.

చేయిసాచి కూజా అందుకోవడానికి బాగా వంగాల్సివచ్చింది. కూజా అందింది కానీ ఈలోపల అతని మొహం తన శరీరానికి పూర్తిగా హత్తుకుపోయింది. గ్లాసు లేదు. కూజా ఒంపి అతని మొహం మీద చల్లడంలో కాస్త ఎక్కువగా ఒలికి తన ఒడంతా తడిసిపోయింది. నీళ్ళు క్రిందదాకా పోయి సిగ్గేసింది. శేఖరంలో కాస్త కదలిక వచ్చి చేతులు కదిపేడు. నిద్రలో దిండు చుట్టే అలవాటేమో, తన నడుం చుట్టుకుని అలాగే పడుక్కుని గట్టిగా ఊపిరి తీస్తున్నాడు.

ఇంతలో మేడమ్ తలుపు తట్టింది.

ఆ చప్పుడికి శేఖరంలో కదలిక వచ్చినట్టుంది. ''ఆ...ఆ'' అంటున్నాడు కళ్లు తెరవలేకపోతున్నా. తనకి ఒక్కసారిగా భయం వేసింది. శేఖరం ఇలా మూలగడం వింటే మేడమ్ తలుపులు బాది మరీ తెరిపిస్తుందేమోనని. అతని నోటినుండి వచ్చే శబ్దం ఆపడానికి తను చటుక్కున వంగి అతని పెదాలను తన పెదాలతో మూసేసింది. శేఖరం చప్పరిస్తూ ఉండిపోయాడు. బయట మేడమ్ రెండు, మూడు సార్లు తలుపు తట్టి గాఢంగా నిద్రపోతున్నవాడిని లేపడమెందుకనుకుందో ఏమో వెళ్లిపోయింది.

ఆమె వెళ్లిపోయిందని రూఢీగా తెలిసిన తర్వాతనే తను లేవబోయింది. కానీ శేఖరం అప్పటికే స్పృహలోకి వచ్చేసి తనను ముద్దాడుతున్నాడు. తను లేవబోయినా నడుం పట్టుకుని వదలలేకపోగా తన తొడలమీద హాయిగా శయనించాడు. క్రమంగా తనను వెనక్కి వాల్చి ఒడుపుగా శరీరాలు రెండూ ఒక్కటయ్యేట్టు గాఢంగా కౌగలించుకున్నాడు. కండలు తిరిగిన అతని శరీరం ఒత్తిడికి తన శరీరం మైనపు ముద్దే అయ్యింది. అతను దాన్ని తనకు ఇచ్చవచ్చినట్టు మలచుకోబోతూండగా తనకు సిగ్గు ముంచుకువచ్చింది. నెట్టేయబోయింది కానీ తనవల్ల కాలేదు. ఈ బిడియస్తుడు ఇంత రసి

## A జోక్స్

### గడుగ్గాయి

''ఇదిగో అమ్మాయ్! మగ పిల్లల కాలేజీలో చదువుతున్నావ్. కాస్త కాలు జారకుండా చూసుకో'' అంది రమ తల్లి.

''అందుకే కదమ్మా నేను మన పక్కింటి రవి మీద చెయ్యేసి నడుస్తున్నా'' అందా గడుగ్గాయి.

★★★

### వయసు

''ఈ ఓణీ వేసుకుంటే నా వయసు బాగా తగ్గినట్టు కనిపిస్తోంది'' అంది తారాశ్రీ మురిపెంగా విలేకరితో.

''మీ వయసెంత?'' విలేకరి అడిగాడు.

''ఇర్వై'' అంది తారాశ్రీ.

మళ్లీ అడిగాడు విలేకరి ''ఓణీలో కాదండి మామూలుగా.''

–కె.శ్రీధర్ చౌదరి (వైజాగ్)

# విరహవేదన మధురమైనదే!



విరహం చాలా తీయనిది. అది అనుభవిస్తేగానీ తెలియదు. దాని విలువ కాలాన్ని కరిగించి చల్లని వెన్నెలై జ్వలింపజేసేది. మండుటెండలో సైతం వాడని మల్లెలు ఈ విరహ జ్వాలలకు కందిపోతాయంటే అతిశయోక్తికాదు. చరిత్ర పుటలలో శకుంతల, రాధ, ఊర్మిళ గాధలే విరహాలకు ప్రణయ వేదికలు. ఒక్క మాటలో చెప్పాలంటే విరహం లేనిది ప్రేమకు విలువలేదు. ప్రేమ పరిమళాన్ని చవి చూడాలంటే విరహం అందించే నిరీక్షణ అనే తపస్సును అనుభవించక తప్పదు.

అన్నింటినీ మరిపించి మనోఫలకములో తీయని స్పందనగా రేగి అంతరంగాలను అనురాగపు డోలలూగించి రేపటికై తీయగా నిరీక్షింపజేసే ఆశాజ్యోతే విరహం.

ప్రేమ సంపూర్ణంగా విరియాలంటే విరహవీణలో ఉన్న రాగాలు ఆలకించవలసిందే. మరి ప్రేమను రేకెత్తించే విరహపు విలువలు ఎలా వుంటాయి?


ప్రేమే నిజమైతే విరహం ఇరువురినీ ఒకేలా బాధించి మనస్సును జ్వలింపజేస్తుంది.

నిజమైన ప్రేమ వెల్లడి కావాలంటే విరహ వేదన తర్వాత ప్రేమికుల కలయిక జీవితంలో అనురాగామృతాల సంగమం అవుతుంది.

ప్రేమ పల్లవించే మనసు మధురమైతే, విరహాలు అందించిన తీయని స్మృతులకు ప్రకృతే ప్రణయ వేదికగా మారుతుంది.

విరహం జత కలిపిన ప్రేమ వల్ల ప్రేమికుడు భావుకుడుగా మారుతాడు. ఆ భావకత్వంలో భావనలు రాగరంజితంగా ఉంటాయి.

–జి.విజయారమణ




కుడా? అని తను ఆశ్చర్యపడుతూండగానే అతని చేతులు చిలిపి పనులు చేయసాగాయి. ఒళ్లు వశం తప్పి సర్వస్వం అర్పించడానికి తను సిద్ధమయ్యే సమయంలోనే తలుపు బయట ఝాన్సీ గొంతు మెల్లగా వినబడింది. ''దుర్గా, మేడమ్ నీ రూమ్‌కి వస్తోంది చెకింగ్‌కి'' అని. దానితో అప్పటి కార్యక్రమానికి అంతరాయం కలిగింది.

కానీ నాలుగు రోజుల తర్వాత మునిమాపు వేళ పూలతోటలో అలాటి అంతరాయం ఏదీ రాకపోవడం చేత తామిద్దరూ ఒకటవడం జరిగింది. అసలు తనకి శేఖరం అంటే ఎప్పుడూ ఆ ఉద్దేశ్యం లేకపోయినా ఆ రాత్రి సంఘటన వల్ల అతని శరీరం తనకు పరిచయమై తనను నిలవనీయలేదు. టూర్ నుండి తిరిగివచ్చాక ఒకరి మనసు మరొకరికి ఇచ్చిపుచ్చుకోవడం, దరిమిలా వివాహం జరిగాయి. ఇప్పుడు పన్నెండేళ్ల తర్వాత ఆ సంఘటన దాదాపు మరుపున పడుతున్నప్పుడు జానకి కనబడడం.. జానకేనా?''

రైలు ఇంజన్ జర్క్ ఇవ్వడంతో దుర్గ వర్తమానంలోకి వచ్చిపడింది. రైలు ఇంకా ఐదు నిమిషాలుంటుందని ఎవరో అంటున్నారు. నీళ్లు పట్టుకుంటే మంచిదనుకుని వాటర్ జగ్ తీసుకుని రైలు దిగి కూలర్ వెతుక్కుంటూ వెళ్లింది. కూలర్ కోసం చూస్తుండగానే ''హాయ్, దుర్గా'' అని భుజం మీద చేయి పడింది. తిరిగిచూస్తే జానకి.

''అయితే నువ్వు నువ్వేనన్నమాట! ఆరంజి కలర్ శారీ..''

''ఏడిసినట్టుంది. అంటే నన్ను చూసి కూడా గుర్తుపట్టలేదన్నమాట! నీకు ఒళ్లొచ్చిందికానీ నాకు రాలేదుగా'' అంది జానకి నవ్వుతూ.

''అవునే నేను పెళ్లయినదాన్ని. నువ్వైతే..అవునూ పెళ్లి చేసుకున్నావా ఇప్పటికైనా?''

''లేదు. ఈ ఊళ్లోనే లెక్చరరు ఉద్యోగం వెలగబెడుతున్నాను. నీలాటి స్టూడెంట్లతో రోజూ వేగుతూంటే చాలదూ, మళ్లీ మొగుడొకడా? అవునూ, శేఖరం ఎలా వున్నాడు?''

''అదేమిటే పెళ్లి చేసుకోవాల్సింది. నిన్ను చూసి ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్లిపోయాను. మా పెళ్లి నీవల్లే అయిందని గుర్తొచ్చింది. గుర్తుందా? ఆ ప్రాక్టికల్ జోక్ చేయద్దని నువ్వు నన్ను వారించావు. శేఖరానికి ముందే చెప్పేస్తానని బెదిరించావు. చెప్పి ఉంటే అతను రూములోంచి పారిపోయి వుండేవాడు. మామధ్య జరిగినది జరక్కుండాపోయేది. నా రిక్వెస్టు మన్నించి శేఖరానికి చెప్పకుండా నాకు మేలు చేసావు కాబట్టి మా పెళ్లికి నువ్వు ఒకలా కారణమనే చెప్పాలి''

''దుర్గా, నీకో రహస్యం చెప్పనా?'' అంది జానకి ఆర్ద్రంగా.

''ఏమిటా రహస్యం''

''నేను ఆరోజు శేఖరం వద్దకు వెళ్లి నీ ప్లానంతా చెప్పేసాను''

''మరి?'' అంది దుర్గ తెల్లబోతూ.

''శేఖరానికి నువ్వంటే ఇష్టంలేదప్పుడు. నిన్ను ఖంగారు పెట్టి అల్లరి పెడదామనే అలా నటించాడు. తను కేక పెడితే నువ్వు ఒంటరిగా మిగిలిపోతావని ముందే ఊహించాడు. కానీ తర్వాత జరిగినది అలా జరుగుతుందని ఊహించలేకపోయాడు. మీ ఏకాంతం ఎంతవరకూ దారితీస్తుందో అతనికి తట్టలేదు.''

''నిజంగానా? పోన్లే తర్వాత ఇష్టపడే చేసుకున్నాడుగా. ఇంతకీ నేను వద్దని బతిమాలినా నువ్వెందుకు వెళ్లి చెప్పినట్టు?''

''ఎందుకంటే..ఎందుకంటే..నేను శేఖరాన్ని ప్రేమించాను కనుక. నీ ఆకతాయి పన్లు చెప్పి నీమీద అసహ్యాన్ని పెంచుదామనుకున్నాను కనుక. చివరికి నేను స్నేహితురాలిగా మిలిగిపోయాను. నువ్వు ప్రియురాలిగా తర్జుమా అయిపోయావు'' అంది జానకి విషాదంగా చిరునవ్వు నవ్వుతూ.


దుర్గ ఏమీ మాట్లాడలేదు. స్నేహితురాలి చేతిని తన చేతిలోకి తీసుకుంది. రైలు కూత వేసి బయల్దేరబోతూంటే రైలెక్కుతూ అడిగింది. ''శేఖరాన్ని పొందలేకపోయినందుకేనా ఈ బ్రహ్మచర్యం?'' అంది.

కన్నీరు తుడుచుకుంటూ అవునన్నట్టు తలూపింది జానకి.


★

# హేండ్ కర్చీఫ్ సంగతులు

ఇప్పుడు మనం హేండ్ కర్చీఫ్ అనుకుంటున్నది మొదట్లో కర్చీఫ్ మాత్రమే. రెండు ఫ్రెంచ్ పదాల్లోంచి కర్చీఫ్ పుట్టింది. ఇందులో 'కర్' అంటే ఇంగ్లీషులో 'కవర్', 'చీఫ్' అంటే ఇంగ్లీష్‌లో హెడ్.



అంటే కర్చీఫ్ అనేది తొలుత తలపై కప్పుకునేది మాత్రమేనని అర్థం. ఎండల్నుంచి అనుకూల వాతావరణం పరిస్థితుల్నించీ మనిషి తనని తాను కాపాడుకోవడానికి ఈ కర్చీఫ్‌ని కనిపెట్టాడు.



నాటి రోమన్లు చదరం ఆకారంలో వుండే ఈ కర్చీఫ్‌లను ధరించేవారట. పదిహేనో శతాబ్దంలో చైనా రైతులు గుడ్డముక్కలతో చేసిన రుమాళ్ళను ధరించేవారని చెబుతున్నారు.

అంతగా బరువు వుండని తేలికపాటి గుడ్డముక్కతో చేసిన ఈ రుమాళ్ళను చైనా రైతులు ఎండబారిన పడకుండా తలపై ధరించేవారట. వీటిని చూసిన ఫ్రెంచ్ నావికులు తమ ఇండ్లలో స్త్రీలకు కర్చీఫ్‌లు తెచ్చి ఇచ్చేవారట. పైగా అవి చైనీస్ సిల్క్‌తో మరింత ముచ్చటగా వుండడంతో ఫ్రెంచ్ స్త్రీలకు బాగా నచ్చాయి. దీనికి మొదట కర్చీఫ్ అని పేరు పెట్టింది వాళ్ళే.

సాధారణంగా మల్లెపువ్వులా తెల్లగా, మెత్తగా వుండే గుడ్డతో ఈ కర్చీఫ్‌ల్ని తయారు చేసేవారు. మొదట్లో కర్చీఫ్‌ను ఫ్రెంచ్‌వాళ్ళు కవర్‌చెఫ్ అనేవారు. తర్వాత అదే కర్చీఫ్‌గా మారిపోయింది.

విశేషం ఏమిటంటే ఆ తర్వాత కర్చీఫ్ అంటే తలపై ధరించేది అనే వాడుక క్రమంగా తొలగిపోయింది. పదిహేనో శతాబ్దంలో ఇంగ్లండ్‌లో నాప్‌కిన్‌ల వాడకం వుండేది. ముక్కు మొహం తుడుచుకోవడానికి, భోజన సమయాల్లో చేతులు తుడుచుకోవడానికి నాప్‌కిన్‌లు ఉపయోగించేవారు. ముక్కు శుభ్రతకోసం ఆంగ్లేయులు కర్చీఫ్‌ని చేతుల్లో వుంచుకునేవాళ్లు. అలా కర్చీఫ్ కాస్తా హేండ్ కర్చీఫ్ అయింది.

జేబులు వున్న వస్త్రాలు వ్యవహారంలోకి వచ్చేసరికి అది జేబురుమాలు అయింది. ఇప్పుడు స్త్రీలకు హేండ్ బ్యాగులు వచ్చాయి కాబట్టి జేబురుమాళ్ళు అనే మాట కూడా పోయి కేవలం కర్చీఫ్‌లు మిగిలిపోయాయి.

ఇన్నేళ్ళ చరిత్రలో కర్చీఫ్ ఎంతో మారిపోయింది. దాని రూపురేఖలే కాదు, వాడకం తీరులోనూ మార్పు వచ్చింది.

ఇప్పుడు కర్చీఫ్‌లను పబ్లిసిటీ కోసం కూడా వాడేస్తున్నారు. కొన్ని కంపెనీలు అందమైన కేలండర్లని కర్చీఫ్‌లపైన ముద్రిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో ప్రతి రెస్టారెంట్‌లోనూ పేపర్ నాప్‌కిన్స్ రావడంతో ఈ కర్చీఫ్‌ల వాడకం కొంత తగ్గిపోయిందని అంటున్నారు. ఉన్నత వర్గాలలో ముఖ్యంగా బిజినెస్ వర్గాలలో సూట్ జేబుల్లో తెల్లటి హేండ్ కర్చీఫ్ ఇప్పటికీ కన్పిస్తుంది. అదొక ఫ్యాషన్‌గా మారిపోయింది.

**-మాలిక్**